క్లుప్తంగా

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

రామకృష్ణాపూర్: క్యాతనపల్లిలోని ఎమ్మెల్యే స్వగృహంలో 5వ వార్డు అమరవాది గ్రామానికి చెందిన ముగ్గురికి సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అందజేశారు. కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ మహేష్ పాల్గొన్నారు.

పోలీసుల కళాజాత



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ

కోటపల్లి: మండల కేంద్రంలో సీఐ విద్యాసాగర్ ఆధ్వర్యంలో పోలీసులు కళాజాత నిర్వహించారు. పోలీసుల కళాజాతలో కళాబృందం సభ్యులు ప్రజలకు సాంఘిక దురాచారాలు, డయల్ 100, ఆన్‌లైన్ మోసాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, మూఢనమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు. నేర నిరూపణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తమ గ్రామంలో కెమెరాలు అమర్చుకునేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సైలు సురేశ్, సుబ్బారావు, సర్పంచ్ రాగం రాజక్క, మాజీ ఎంపీటీసీ స్వామి పాల్గొన్నారు.

హెచ్ఐవీ నియంత్రణపై అవగాహన

మంచిర్యాలటౌన్: రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, సంపూర్ణ సురక్ష హెచ్ఐవీ ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం నిర్వహించారు. ప్రతి ఒక్కరూ హెచ్ఐవీపై అవగాహన కలిగి ఉండాలని, ప్రజలందరూ హెచ్ఐవీ గురించి ఒకరికొకరు చర్చించుకుని, జిల్లాలో హెచ్ఐవీ లేకుండా చేయాలని కౌన్సిలర్ నరేందర్ వివరించారు. జాతీయ ఎయిడ్స్ నివారణ సంస్థ నిర్దేశించిన లక్ష్యం ప్రకారం 2021జనాభా లెక్కల ప్రకారం 95శాతం మందికి వారి హెచ్ఐవీ స్థితి తెలిసి ఉండాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చక్రపాణి, వైస్ ప్రిన్సిపాల్ పట్వర్ధన్, స్నేహ ఎన్జీవో ప్రోగ్రాం మేనేజర్ పి.రాజేందర్, జీఎస్ఎం సుజాత, అంజలి, లత, కళ్యాణ్, లక్ష్మి పాల్గొన్నారు.

సమయపాలన పాటించరా..!



భీమిని: కన్నెపల్లి మండలంలోని జెడ్పీఎస్ఎస్ పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలలో 14మంది ఉపాధ్యాయులు ఉన్నప్పటికీ ఉపాధ్యాయ దినోత్సవం రోజు ఇద్దరు మాత్రమే సమయానికి హాజరయ్యారు. అరగంట ఆలస్యంతో మిగితా ఉపాధ్యాయులు హాజరుకావడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు. ఇలాగే జరిగితే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు.

గుడిసెలకు నిప్పుపెట్టిన వారిని అరెస్ట్ చేయాలి



చెన్నూర్: సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ

చెన్నూర్: మండలంలోని బావురావుపేట శివారులో పేదలు వేసుకున్న గుడిసెలను కాల్చివేసిన వారిని వెంటనే అరెస్ట్ చేసి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి అన్నారు. గుడిసెల కాల్చివేతను నిరసిస్తూ బావురావుపేట గుడిసెల వద్ద నుంచి స్థానిక అంబేద్కర్ చౌక్ వరకు సీపీఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. నిందితులను అరెస్ట్ చేయకపోతే రానున్న రోజుల్లో జిల్లా వ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి అవేజ్, జిల్లా మహిళ కార్యదర్శి మంగేశ్వరి, నాయకులు చందు, రవి, రాజేశ్వరి పాల్గొన్నారు.

చెన్నూర్‌రూరల్: గుడిసెలను దగ్ధం చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఎస్పీ జిల్లా నాయకుడు రామస్వామి, నియోజకవర్గ నాయకుడు రాకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్, సహాయ కార్యదర్శి అనీల్ డిమాండ్ చేశారు. బాధితులను మంగళవారం పరామర్శించారు.

మంచిర్యాల కేజీబీవీలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న స్పెషల్ ఆఫీసర్ స్వప్న





బెల్లంపల్లి: నివాళులర్పిస్తున్న ఎంఈఓ, సీఓఈ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు



దండేపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు రాజేశ్వర్‌రావుకు సన్మానం



తాండూర్: సన్మానం పొందిన ఉపాధ్యాయులు



బెల్లంపల్లిరూరల్: సన్మానం పొందిన ఉపాధ్యాయులతో సర్పంచ్



చెన్నూర్ ఎన్ఎవాడలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కౌన్సిలర్



మంచిర్యాలటౌన్: టీచర్లను సన్మానిస్తున్న మున్సిపల్ వైస్ చైర్మన్



భీమారం అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్స్ డే వేడుకలు

ఘనంగా టీచర్స్ డే

మంచిర్యాలఅర్బన్/దండేపల్లి/లక్సెట్టిపేట/జన్నారం/చెన్నూర్‌రూరల్/భీమారం/తాండూర్/బెల్లంపల్లిరూరల్/బెల్లంపల్లి/కాసిపేట/భీమిని/మంచిర్యాలటౌన్/చెన్నూర్: జిల్లా వ్యాప్తంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. గురువులను విద్యార్థులు, పలు పార్టీల నాయకులు సన్మానించారు. సర్వేపల్లి రాధాక్రిష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థులకు నైతిక విలువలతో బోధించే విద్యతోనే ఉత్తమమైన సమాజం ఆవిష్కృతమవుతుందని, విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడంలో, సమాజ మార్గదర్శకులను తయారు చేయడంలో గురువుల పాత్ర ఎంతో కీలకం అన్నారు. ఉత్తమ పంతుళ్ల నిస్వార్థపు సేవలు, త్యాగం వెలకట్టలేనివన్నారు. గురువుల మాటలను అనుసరించి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, గురుశిష్యుల బంధం కలకాలం నిలవాలని ఆకాంక్షించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



భీమినిలో ఉపాధ్యాయ వేషధారణలో..



చెన్నూర్‌రూరల్: అంగ్రాజ్‌పల్లిలో...



లక్సెట్టిపేట: సన్మానిస్తున్న నాయకులు



జన్నారం: సన్మానిస్తున్న ఎస్సై



కాసిపేటలో...

■ బొగ్గుబాయి వార్తలు

వృత్తి శిక్షణ మహిళలకు రాతపరీక్ష



పరీక్ష రాస్తున్న మహిళలు

తాండూర్: 2022–23ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు మంగళవారం మాదారం టౌన్‌షిప్‌లోని కమ్యూనిటీ హాల్లో రాత పరీక్ష నిర్వహించారు. మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్ శిక్షణ పొందిన మహిళలు రాత పరీక్ష రాశారు. సింగరేణి సేవా సమితి చీఫ్ కో ఆర్డినేటర్ డీఎస్.శివకుమార్, కేజీఎంపీ నరేష్‌లు పరీక్షలు నిర్వహించారు. శిక్షకులు ఝాన్సీ, సౌజన్య పాల్గొన్నారు.

నేడు వృత్తి శిక్షణ కోర్సులపై రాత పరీక్ష

మందమర్రిరూరల్: ఏరియాలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో శిక్షణ పొందిన వారికి బుధవారం సీఈఆర్ క్లబ్ ఆవరణలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రాతపరీక్ష ఉంటుందని ఏరియా జీఎం మనోహర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మందమర్రి ఏరియాలో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్, మగ్గంవర్క్ కోర్సుల్లో 621మంది మహిళలు శిక్షణ పొందిన వారిలో ఉన్నారని, వారు సమయానికి రాత పరీక్షకు హాజరుకావాలని సూచించారు.

లక్ష్యాలకు అనుగుణంగా ఉత్పత్తి సాధించాలి

నస్పూర్: బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలకు అనుగుణంగా, ఉత్పత్తిలో ఎలాంటి విగాతం కలుగకుండా లక్ష్యాలు సాధించాలని డైరెక్టర్లు ఎన్‌వీకే శ్రీనివాస్(ఆపరేషన్స్), (ప్రాజెక్టు అండ్ ప్లానింగ్)జి.వెంకటేశ్వర్‌రెడ్డి సూచించారు. డైరెక్టర్లు మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు సీహెచ్‌పీ ఆధునీకరణ, పనితీరు, వేగవంతమైన బొగ్గు రవాణా, నాణ్యతా ప్రమాణాలు తదితర విషయాలపై జీఎంను అడిగి వివరాలు సేకరించారు. ఉపరితల గనుల్లో ఉపయోగించే భారీ యంత్రాల పనితీరు, వాటి వినియోగంపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఇందారం ఓసీపీ పీఓ ఎం.శ్రీనివాస్, డీజీఎం సీహెచ్‌పీ డీవీ రావు, ఎస్ఆర్‌పీ ఓసీపీ ఇంజనీర్ చంద్రశేఖర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం



మొక్కలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు

నస్పూర్: రాబోయే భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని ఎమ్మెల్యే నడిపల్లి దివాకర్‌రావు తెలిపారు. పట్టణ పరిధిలోని సింగాపూర్ ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో మంగళవారం ఆయన ఇంటింటికీ మొక్కలు పంపిణీ చేశారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని పరిరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, కమిషనర్ రమేశ్, కౌన్సిలర్లు కుర్మిల్ల అన్నపూర్ణ, బౌతు లక్ష్మి, బేర సత్యనారాయణ, పూదరి కుమార్, కో ఆప్షన్ సభ్యురాలు బాగ్యలక్ష్మి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, పంబాల ఎర్రయ్య, జనా ర్ధన్, రామస్వామి, దగ్గుల మధూకర్, కాటం రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి



అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇస్తూ...

పాతమంచిర్యాల: ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేకల దాసు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మంగళవారం నివాళులర్పించి విగ్రహానికి వినతిపత్రం అందించారు. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె శిబిరాన్ని సందర్శించి ఉద్యోగుల సమ్మెకు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ అధ్యక్షుడు ఖలీందర్ అలీఖాన్, నాయకులు దేవి పోచన్న, లింగం రవి, ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు దేవరబోయిన బాపు, మోహన్, రాజ్‌కుమార్, శివ, దనలక్ష్మి, సరిత, భారతి, రాజమణి, విజయలక్ష్మి, స్రవంతి, మహేందర్, సురేఖ, పావణి, మధు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆశవర్కర్ల సమస్యలు పరిష్కరించాలి



బెల్లంపల్లి: యూహెచ్‌సీ ఎదుట ధర్నా

బెల్లంపల్లి: ఆశా వర్కర్ల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ డిమాండ్ చేశారు. బెల్లంపల్లిఅర్బన్ హెల్త్ సెంటర్ ఎదుట మంగళవారం ఆశకార్యకర్తలు ధర్నా చేశారు. వీరికి బీజేపీ నాయకులు సంఘీభావం ప్రకటించి దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా ఏమాజీ మాట్లాడుతూ.. పెరుగుతున్న ధరలకు సరిసమానంగా ఆశ కార్యకర్తల పారితోషికాన్ని పెంచకుండా, ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటోందని విమర్శించారు. వెంటనే పారితోషికం పెంచి శ్రమదోపిడీకి గురి కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు కేశవరెడ్డి, గోవర్ధన్, నవీన్, శ్రావణ్‌కుమార్, నర్సింగ్, ఆశవర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు సమ్మక్క, పుష్పలత, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్లంపల్లిరూరల్: మండలంలోని తాళ్లగురిజాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొయ్యల ఏమాజీ ఆశ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపారు.

తాండూర్: స్థానిక పీహెచ్‌సీ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశ కార్యకర్తలు ధర్నా చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం, ఆశ కార్యకర్తలు రాజేశ్వరి, తిరుమల, రేవతి, విజయలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రచారం

బెల్లంపల్లి: కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల బతుకులు మారుతాయని మహిళ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి సీ.హెచ్.దుర్గాభవానీ అన్నారు. బెల్లంపల్లి మున్సిపాలిటీ షంషీర్‌నగర్, అంబేద్కర్ నగర్, ఇంద్రానగర్‌లలో మంగళవారం గడపగడపకూ కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రజల బతుకులు అధ్వానంగా మారాయని విమర్శించారు. కార్యక్రమంలో దుర్గారాణి, రాజేశ్వరి, యశోద, అంకమ్మ, యువజన నాయకులు మల్లేష్, గణేష్, అంజి, నారాయణ, ప్రదీప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'నా మట్టి - నా దేశం'

మందమర్రిరూరల్: పట్టణంలోని అంగడిబజార్, మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో 'నా మట్టి – నాదేశం' అనే కార్యక్రమంలో భాగంగా, ఆ ఏరియాల నుంచి మట్టిని సేకరించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సంజీవరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సప్పిడవి నరేష్, మండల అధ్యక్షుడు నర్సింగ్, నాయకులు ఆరుముల్ల పోషం తదితరులు పాల్గొన్నారు.

ఆశలకు ఆరోగ్య అంశాలపై అవగాహన ఉండాలి

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఆశకార్యకర్తలు అన్ని ఆరోగ్య సంబంధిత అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని డివిజన్ వైద్య, ఆరోగ్య శాఖాధికారులు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ)లో ఆశ డే సందర్భంగా మంగళవారం ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలకు హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సీహెచ్‌ఓ రాంమూర్తి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. వ్యాధి నిరోధక టీకాల మీద ఆశలు, ఏఎన్ఎంల ద్వారా పలు ప్రశ్నలకు సమాధానాలు రాబడుతూ పుట్టినప్పటి నుంచి పిల్లలకు ఏఏ దశల్లో ఏ టీకా ఇవ్వాలో వివరంగా తెలియజేశారు. ప్రసవాలు ప్రభుత్వ ఆస్పత్రుల్లో జరిగేలా చూడాలని తెలియజేశారు. సమావేశంలో ఆరోగ్య కేంద్ర పర్యవేక్షకులు రఘుపతి, పద్మ, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, సరస్వతి, మాలతి, లక్ష్మి, సుజాత, జ్యోతిర్మయి, మేరీ సుహాసిని, ఆదిలక్ష్మి, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

గనులపై కామ్రేడ్ కొమురయ్య వర్ధంతి



బెల్లంపల్లి: శ్రద్ధాంజలి ఘటిస్తున్న కార్మికులు



నివాళులర్పిస్తున్న ఏఐటీయూసీ మహిళా ఉద్యోగులు

బెల్లంపల్లి: సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అగ్రనేత దివంగత మనుబోతుల కొమురయ్య వర్ధంతిని మంగళవారం బెల్లంపల్లిలో నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సింగరేణి సివిల్ విభాగం కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. సింగరేణి కార్మిక వర్గానికి కొమురయ్య చేసిన సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ సివిల్ విభాగం ఇన్‌చార్జి రత్నం ఐలయ్య, సివిల్ విభాగం ఫిట్ సెక్రెటరీ సతీష్, కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పాల్గొన్నారు.

కాసిపేట: మందమర్రి ఏరియా కాసిపేట, కాసిపేట 2గనులపై కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, బ్రాంచి కోశాధికారి నాగేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌లపై కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. నివాళులు అర్పించారు.

రామకృష్ణాపూర్: మందమర్రి ఏరియాలోని ఆర్‌కేపీ ఓసీలో కొమురయ్య వర్ధంతిని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కార్యదర్శి అక్బర్‌అలీ, బ్రాంచి కార్యదర్శి అంజనేయులు, సంపత్‌కుమార్, రాజేశ్వర్‌రావు, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోడు సర్వే చేపట్టాలని గిరిజనుల ధర్నా



ఎంపీడీఓతో మాట్లాడుతున్న లక్ష్మి

నెన్నెల: పోడు భూముల సర్వే చేపట్టాలని కోరుతూ నెన్నెల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట రెండో రోజు మంగళవారం గిరిజన మహిళలు ధర్నా చేపట్టారు. కార్యాలయం ఎదుట బైఠాయించి అధికారులను బయటకు వెళ్లకుండా భీష్మించుకొని ముఖద్వారం ఎదుట కూర్చొని నిరసన తెలిపారు. ఎంపీడీఓ బయటకు వచ్చి సమాధానం చెప్పాలంటూ నినాదాలు చేశారు. ఐటీడీఏ పీఓ ఆదేశాలు ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయిలో ఎందుకు పోడు సర్వే చేయడం లేదని ఎంపీడీఓను ప్రశ్నించారు. కూలీ పనులను వదులుకొని మూడు నెలల నుంచి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఆదివాసీ గిరిజనులంటే మీకు అంత అలుసు ఎందుకని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందించిన ఎంపీడీఓ వరలక్ష్మి బయటకు వచ్చి మాట్లాడుతూ.. ఐటీడీఏ పీఓ నుంచి వచ్చిన లెటర్‌ను కలెక్టర్‌కు పంపించామని వారంరోజుల్లో గ్రామాల వారీగా కార్యదర్శులతో క్షేత్ర స్థాయిలో సర్వే చేయిస్తామన్నారు. అటవీ, రెవెన్యూ, పంచాయతీ శాఖలు కలిసి సర్వే చేయాల్సి ఉంటుందని, ఎఫ్ఆర్‌సీ కమిటీ పోడు గ్రామాలను చూసి ఆ భూములు సాగులో ఉంటే సాగులో ఉన్నట్లు లేకుంటే లేనట్లు అక్కడి పరిస్థితిని రాసి పంపిస్తామన్నారు. ఈ విషయంపై అటవీ, రెవెన్యూశాఖలకు లెటర్ పెడతామన్నారు. ఐటీడీఏ నుంచి వచ్చే సంక్షేమ పథకాలను ఆదివాసీ గిరిజనులకు అందేలా చూడాలని తెలంగాణ ఆదివాసీ గిరిజన మహిళా రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి అధికారులను కోరారు. గ్రామాల వారీగా రోజుకో గ్రామంలో సర్వే చేయించేందుకు కృషి చేస్తామని ఎంపీడీఓ హామీ ఇవ్వడంతో గిరిజనులు ఆందోళన విరమించుకున్నారు. కార్యక్రమంలో కుశ్నపల్లి, కోణంపేట, చిత్తాపూర్ గ్రామాల గిరిజన మహిళలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

రోగులకు పండ్లు పంపిణీ

జన్నారం: నేషనల్ చారిటీ డే పురస్కరించుకుని స్లేట్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు, యాజమాన్యం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.

అవగాహన ర్యాలీలు చేయాలి

జన్నారం: ఎన్నికలు సమీపిస్తున్నందునా, ఎన్నికలపై అవగాహన పొందేందుకు ప్రతి గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులతో, గ్రామ పంచాయతీ సిబ్బందితో ర్యాలీ చేయాలని తహసీల్దార్ వనజారెడ్డి మంగళవారం తెలిపారు.

ప్రైవేట్ స్కూళ్లపై చర్య తీసుకోవాలి

వేమనపల్లి: ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వేమనపల్లి మండలంలోని గొర్లపల్లి వాల్మీకి పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలని నేతకానీ స్టూడెంట్ ఫెడరేషన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ డిమాండ్ చేశారు. పాఠశాలను మంగళవారం సందర్శించి మాట్లాడారు. కనీస వసతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఆరోపించారు.

రక్తదాన శిబిరం

మంచిర్యాలటౌన్: లయన్స్ క్లబ్ లయన్ వి.మధుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, లయన్స్ క్లబ్ గవర్నర్ హనుమాండ్ల రాజిరెడ్డి, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అనంతుల శివ ప్రసాద్‌ల పుట్టిన రోజు సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ హరిశ్చంద్ర రెడ్డి హాజరై, రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. దాదాపు 28మంది స్వచ్ఛందంగా రక్తాన్ని అందించినట్లు తెలిపారు.

టార్గెట్ పూర్తి చేయాలి

చెన్నూర్‌రూరల్: ఉద్యానవన పంటల టార్గెట్ పూర్తి చేయాలని ఎంపీడీవో టి.శ్రీనివాస్ సూచించారు. చెన్నూర్‌లోని ఎంపీడీవో కార్యాలయంలో ఉద్యావన పంటల టార్గెట్ రీచ్ అయ్యేందుకుగాను పంచాయతీ కార్యదర్శులకు, ఈజీఎస్ టీఏలు, ఏఈఓలకు మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

'ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు'

మంచిర్యాలరూరల్(హాజీపూర్): ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావును అర్థం లేకుండా విమర్శిస్తే సహించేది లేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ హెచ్చరించారు. పలువురు కాంగ్రెస్‌లో చేరుతూ బీఆర్ఎస్, ఎమ్మెల్యేపై అనవసరంగా ఆరోపణలు చేయడాన్ని ఖండిస్తున్నామని తెలిపారు.